సాక్షి
విజయనగరం

శనివారం । 4 । మే । 2024



నేతన్న నేస్తంతో చేనేతకు ఊపిరి - 10లో

గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యానికి గురైన చేనేత రంగానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఊపిరి పోసింది. నేతన్నకు అండగా నిలిచింది.



ప్రతి ఆస్పత్రిలో సీసీ కెమెరాలు

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ అప్పలరాజు అన్నారు. - 10లో



జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. - 10లో

న్యూస్‌రీల్

పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: పోలింగ్ కేంద్రాలను ఈ నెల 11వ తేదీ నాటికి అన్ని వసతులతో సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, నేమ్ బోర్డులతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర ఎన్నికల అధికారులతో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 12వ తేదీన ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి చక్కని ఆహారం, పానీయాలను అందించాలని ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ కె.కార్తీక్, డీఆర్వో ఎస్.డి.అనిత, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ నేషనల్ ట్రెక్కింగ్ శిబిరానికి జీఎంఆర్ ఐటీ విద్యార్థిని



ఎం.నందినీ వర్మ

రాజాం సిటీ: కేరళలోని ఉదగమండలమ్‌లో ఈ నెల 6 నుంచి 13 వరకు జరగనున్న ఎన్‌సీసీ నేషనల్ ట్రెక్కింగ్ క్యాంపునకు స్థానిక జీఎంఆర్ ఐటీ విద్యార్థిని ఎం.నందినీవర్మ 14 ఆంధ్రా బెటాలియన్ తరఫున ఎంపికైందని ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్ఎస్‌వీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ ఎంపికలు ఇటీవల శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో జరిగాయన్నారు. ఆమెను ప్రిన్సిపాల్‌తో పాటు ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, స్టూడెంట్స్ డీన్ డాక్టర్ వి.రాంబాబు, విద్యార్థులు అభినందించారు.

రేపు అండర్-23 జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు

విజయనగరం: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న (ఆదివారం) అండర్- 23 విభాగంలో పురుషుల జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎల్.ఎస్.రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 2001 సెప్టెంబర్ 1 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వారి ఒరిజినల్ ఆధార్, జన్మదిన ధ్రువపత్రాలతో పాటు స్టడీ సర్టిఫికెట్, ఆఖరి మూడేళ్ల మార్కుల జాబితాలతో పోటీకు హాజరుకావాలని కోరారు. ఉదయం 6.30 గంటలకు ఎంపిక పోటీలు ప్రారంభమవుతాయని, క్రీడాకారులు వైట్ డ్రెస్, సొంత క్రికెట్ కిట్‌తో హాజరు కావాలని కోరారు.

మేజిస్ట్రేట్‌లు బాధ్యతల స్వీకరణ

సాక్షి ప్రతినిధి, విజయనగరం:జిల్లాలో ముగ్గురు మేజిస్ట్రేట్‌లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మొబైల్ మేజిస్ట్రేట్‌గా పి.బుజ్జి, ఎక్సైజ్ మేజిస్ట్రేట్‌గా ఎం.శ్రీనివాసరావు, చీపురుపల్లి మేజిస్ట్రేట్‌గా వై.ప్రేమలత ఆ కోర్టుల ఇన్‌చార్జిగా ఇంతవరకు వ్యవహరించిన మేజిస్ట్రేట్‌లు బి.రమ్య, రత్న కుమారిల నుంచి చార్జ్ తీసుకున్నారు. వీరు ముగ్గురు గుంటూరు, విశాఖపట్నం, గాజువాకలో పనిచేస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు.

స్మైల్ ప్లీజ్



హోటల్ సిబ్బందితో ఫొటో దిగిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

గజపతినగరం రూరల్: తెలంగాణా డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క శుక్రవారం గజపతినగరం కేంద్రంలోని ఓ దాబాలో టీ తాగేందుకు ఆగారు. ఒడిశా రాష్ట్రం నుంచి గజపతినగరం మీదుగా విశాఖపట్నం వెళ్తున్న ఆయన కాన్వాయ్ సాయంత్రం ఆరుగంటల సమయంలో టీ తాగేందుకు ఆపారు. ఇరవై నిమిషాల పాటు దాబాలో టీ బ్రేక్ అయ్యిన తరువాత అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అడిగిన వెంటనే వారితో ఫొటోలు దిగారు. అనంతరం తన కాన్వాయ్‌లో విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరారు.

చంద్రబాబు పాపం.. పింఛన్‌దారులకు శాపం

చంద్రబాబు నాయుడు హయాంలో...

నెలలో రోజులు గడిచినా పింఛన్ చేతికందేది కాదు. ఎప్పుడిస్తారో స్పష్టత లేదు. పంచాయతీ కార్యాలయాల వద్ద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన దుస్థితి. కార్యదర్శి రాకకోసం ఎదురుచూసే పరిస్థితి. సిగ్నల్స్ లేకపోతే ఆ రోజు పింఛన్ అందేది కాదు. మరోవైపు పింఛన్ డబ్బుల్లో జన్మభూమి కమిటీల చిలక్కొట్టుడు. పింఛన్‌దారులకు తప్పని కష్టాలు. ఎన్నికల వేళ ఇప్పుడు మళ్లీ పింఛన్‌దారులపై 'కూటమి' అక్కసు. వలంటీర్ల సేవలను దూరం చేసి పింఛన్లు అందకుండా ఇబ్బంది పెడుతున్న పరిస్థితి.

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో..

ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్‌దారుల ఇంటి ముంగిటకు వలంటీరు వచ్చి.. వేలిముద్ర తీసుకుని చేతికి పింఛన్ డబ్బులు అందజేసేవారు. కరోనా వంటి కష్ట కాలంలోనూ పింఛన్ పంపిణీ ఆగలేదు. లేవలేని స్థితిలో ఆస్పత్రిలో ఉన్నా సరే... ఆ డబ్బులు మందుల ఖర్చులకైనా పనికొస్తాయని ఊళ్లు దాటి మానవతాదృక్పథంతో రోగుల వద్దకే వెళ్లి వలంటీర్లు పింఛన్లు అందించేవారు. వ్యవసాయ సీజన్ సమయంలో పొలాలకు వెళ్లి పంపిణీ చేసేవారు. 58 నెలలుగా అవ్వాతాతలకు ఎలాంటి కష్టాలు లేవు.

నిమ్మగడ్డను దేవుడు క్షమించడు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతినెలా వలంటీర్ ఇంటికి వచ్చి మంచపై అనారోగ్యంతో ఉన్న నాకు 1వ తారీఖున పింఛన్ డబ్బులు ఇచ్చేవాడు. చంద్రబాబు సూచనలతో నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి మా లాంటి వృద్ధులకు ఆవేదన మిగిల్చాడు. ఆయనను దేవుడు క్షమించడు. చేసిన పాపం ఊరకనే పోదు.

– నల్ల పెంటయ్య, పింఛన్‌దారు, మరడాం గ్రామం

- నాడు టీడీపీ హయాంలో పంచాయితీ కార్యాలయాల వద్ద పడిగాపులు
- ఎన్నికల వేళ చంద్రబాబు అండ్ కో ఫిర్యాదుతో మళ్లీ బ్యాంకుల వద్ద నిరీక్షణ
- ఆవేదనలో అవ్వాతాతలు, వితంతువులు
- వ్యయప్రయాసలకోర్చి బ్యాంకులకు చేరుకుంటున్న వైనం
- వలంటీర్ల సేవలను అడ్డుకోవడంపై ఆగ్రహం
- చంద్రబాబుకు శాపనార్థాలు



సంతకవిటి: ఏపీజీవీబీలో పింఛన్ డబ్బులు తీసుకునేందుకు బ్యాంక్ మిత్ర వద్ద నిరీక్షిస్తున్న లబ్ధిదారులు

విజయనగరం అర్బన్: చంద్రబాబు హయాంలో ఐదేళ్ల కిందటి వరకు పింఛన్ మొత్తాన్ని రూ.వెయ్యి చొప్పునే అందించేవారు. అది కూడా అర్హులందరికీ కాక, కొద్దిమందికే అందేది. 2019 జనవరి వరకు ఇదే మొత్తం కొనసాగేది. అప్పట్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హడావుడిగా రూ.2 వేలకు పెంచారు. అది కూడా ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన తర్వాత! ఈ సొమ్ము కోసం కూడా పంచాయతీ కార్యాలయాల చుట్టూ గంటలు, రోజుల తరబడి లబ్ధిదారులు పడిగాపులు కాయాల్సి వచ్చేది. వేకువ జామున 6 గంటల నుంచే చెట్లు, గట్టుల వద్ద పాట్లు పడేవారు. మండుటెండలో నిరీక్షించేవారు. పండుటాకుల కష్టాలను కళ్లారా చూసిన వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి నేరుగా ఇళ్ల వద్దకే పింఛను అందించారు.

దీనివల్ల వేలాది మంది వృద్ధులు, దివ్యాంగులు, మానసిక వికలాంగులకు ప్రయోజనం కలిగింది. అంతేకాదు.. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని ప్రతి ఏడాదీ పెంచుకుంటూ వెళ్తూ, రూ.3 వేలు చేసి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారు. ప్రతినెలా ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటికే తీసుకెళ్లి పింఛన్ మొత్తం అందించడం గతంలో ఎప్పుడూ, ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదు. కరోనా వంటి కష్ట సమయమైనా, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఠంచన్‌గా పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే. అన్నగా ఇచ్చిన ఆ మొత్తంతోనే ఎంతో మంది నిర్భాగ్య మహిళలు తమ ఇంటి అవసరాలను తీర్చుకునేవారు. వృద్ధులు నెలకు సరిపడా మందులు కొనుగోలు చేసుకునేవారు. నాలుగున్నరేళ్లు ఇదే విధంగా సాఫీగా సాగింది.



రామభద్రపురం: పింఛన్ కోసం నడవలేని తల్లిని సైకిల్ వెనుక కూర్చోబెట్టి ఎండలో బ్యాంకుకు తీసుకెళ్తున్న కుమారుడు

మళ్లీ ఆ నాటి రోజులే..

చంద్రబాబు హయాంలో పింఛనుదారులు ఎటువంటి ఇబ్బందులు పడేవారో.. మళ్లీ ఆ కష్టాలను రెండు నెలలుగా లబ్ధిదారులు చూస్తున్నారు. ఎండల్లో సచివాలయాలు, బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కిలోమీటర్ల దూరం నడిచి బ్యాంకులకు వస్తూ సొమ్మసిల్లిపడిపోతున్నారు. మొన్నటి వరకూ వలంటీర్లే ఇంటికి తెచ్చి, ఒకటో తేదీనే పింఛన్ ఇచ్చేవారని.. చంద్రబాబు చేయించిన ఫిర్యాదుల వల్ల ఈ వయసులో అవస్థలు పడుతున్నామని వృద్ధులు వాపోతున్నారు. చంద్రబాబుకు మాపై ఎందుకింత పగో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా ఉసురు తప్పకుండా తగులుతుందంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

డోర్ టు డోర్ పంపిణీ 97.25 శాతం పూర్తి

జిల్లాలో మే నెలకు సామాజికి పింఛన్‌దారులు 2,82,903 మంది. వీరిలో 2,11,393 మందికి బ్యాంకు ఖాతాల్లో నగదు జమకానుంది. 30 శాతం మంది బ్యాంకు ఖాతాలు ఇన్‌యాక్టివ్‌గా ఉన్నట్టు సమాచారం. బ్యాంకుల వద్ద పడిగాపులు కాసినా బ్యాంకర్లు చెబితేగాని లబ్ధిదారులకు తెలియని పరిస్థితి. డోర్ టు డోర్ పంపిణీ చేయాల్సిన 68,944 మందిలో ఇంతవరకు 97.25 శాతంతో 67,047 మందికి పంపిణీ చేశారు. దాదాపు అన్ని మండలాలలోనూ 95 శాతం దాటి పంపిణీ జరిగింది.

చంద్రబాబు కుట్రలతోనే ఇదంతా....



ప్రతి నెలా క్రమం తప్పకుండా ఒకటో తేదీనే అవ్వాతాతలకు, అభాగ్యులకు అందించే సామాజిక పింఛన్లపై వలంటీర్లను అడ్డం పెట్టుకుని తెలుగుదేశం పార్టీ రాజకీయం మొదలు పెట్టింది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని... వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తే, ఓటర్లు ప్రభావితం అవుతారంటూ చంద్రబాబు ప్రోద్బలంతో ఆయన శిష్యుడు నిమ్మగడ్డ రమేష్‌కుమార్ హైకోర్టును, ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించారు. బ్యాంకుల్లోనే పింఛన్ మొత్తం జమ చేయాలని కోరారు. దీనిపై ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది. గత నెలలో సచివాలయాల వద్ద పంపిణీ చేసినా ఎక్కడో తప్పు జరిగిపోతోందంటూ మరలా టీడీపీ అండ్ కో ఫిర్యాదులు చేసింది. నిత్యం ఫిర్యాదులు రావడంతో డీబీటీతో బ్యాంకుల ద్వారా పింఛన్ మొత్తం ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది. దీనిపై కూడా 'ఎల్లో' బ్యాచ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.

• పింఛన్ కోసం పాట్లు



ఈ చిత్రంలో పింఛన్ కోసం బయోమెట్రిక్ వేస్తున్న వృద్ధురాలి పేరు మర్రి పారమ్మ. ఆమెది రామభద్రపురం మండలం జన్నివలస పంచాయతీ మధురగ్రామమైన తంగిడిగుడ్డివలస గిరిజన గ్రామం. ఇది మండల కేంద్రానికి సుమారు 10 కిలోమీటర్లకు పైబడి దూరం. అక్కడ నుంచి ఎండతో వచ్చి విశాఖ గ్రామీణ బ్యాంకు సీఎస్పీ పాయింట్ వద్ద పింఛన్ సొమ్ము తీసుకుంది. ఇంతకు ముందు వలంటీరు బాబు నా ఇంటి దగ్గరకు వచ్చి డబ్బులు తెచ్చి ఇచ్చేవారు. చందుబాబు కుట్రతో ఇప్పుడు మాకు ఈ కష్టాలు. మా ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టింది.

– రామభద్రపురం

• పింఛన్ యాతన



ఈ చిత్రం చూశారా.. వీరంతా పింఛన్‌దారులే. చంద్రబాబు అండ్ కో ఎన్నికల కమిషన్‌కు చేసిన ఫిర్యాదు ఫలితంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పింఛన్ డబ్బులను ఈసీ జమచేయించింది. డబ్బులు తీసుకునేందుకు ఇలా బొబ్బిలిలోని స్టేట్‌బ్యాంకు సర్వీస్ పాయింట్‌కు వచ్చారు. గంటల తరబడి నిరీక్షించారు. అవ్వాతాతలను ఇబ్బంది పెడుతున్న చంద్రబాబు బాగుపడడంటూ వృద్ధులు దాడయ్య, మహాలక్ష్మి తదితరులు శాపనార్థాలు పెట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే పాపమని పేర్కొన్నారు.

ప్రజాశీస్సులే శ్రీరామరక్ష

సాధారణ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. ప్రజాశీస్సులు అందుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

ప్రచార పర్వం



ఎన్నికల ప్రచారానికి వెళ్లిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామికి విజయనగరంలోని 38వ డివిజన్ ఉడాకాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మీరు చేసిన అభివృద్ధి పనులకు రుణం తీర్చుకుంటామని చెప్పారు.



బొండపల్లి మండలం నెలివాడలో ఎమ్మెల్సీ సురేష్‌బాబుతో కలిసి గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.



రామభద్రపురం మండలం కొండకెంగువలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు అక్కడి మహిళలు హారతిచ్చి ఆశీర్వదించారు.



కొత్తవలస మండలం చీడివలస గ్రామంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం చేశారు. అక్కడి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు.



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ రాజాంలో శుక్రవారం ప్రచారం చేశారు. ఇంటింటా ఆయనకు మహిళలు హారతిచ్చి మా డాక్టర్ బాబు వచ్చారంటూ మురిసిపోయారు.



భోగాపురంలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు.

5,6,7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును ఈ నెల 5, 6, 7 తేదీల్లో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. దీని కోసం అన్ని నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ మూడు రోజుల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఓటు వేయవచ్చన్నారు. ఓటు హక్కును వినియోగించుకోడానికి విజయనగరంలోని జేఎన్‌టీయూ జీవీ యూనివర్సిటీలో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అకడమిక్ బ్లాక్-1 గ్రౌండ్ ఫ్లోర్‌లోని 1, 2, 3, 4, 5 గదుల్లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రం విజయనగరం నియోజకవర్గంలో ఓటు కల్గిన ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడానికి కూడా జేఎన్‌టీయూ లోని అకడమిక్ బ్లాక్-2లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ ఓటు విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నవారు, కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.

నీరు-చెట్టు.. నిధులు దోచిపెట్టు



సిరిపురంలోని నీరు-చెట్టు పనులు చేపట్టిన పెద్ద చెరువు

- నీరు-చెట్టు పేరుతో గంట్యాడలో రూ.3 కోట్ల వరకు దోచుకున్న టీడీపీ నేతలు
- పనులు చేయకుండానే నిధుల కైంకర్యం

ఈ ఫొటోలో కనిపిస్తున్నది గంట్యాడ మండలంలోని సిరిపురం గ్రామ పెద్ద చెరువు. నీరు-చెట్టు పేరుతో అప్పటి టీడీపీ నాయకులు పనులు చేపట్టారు. తూతూ మంత్రంగా పనులు చేసి రూ.6 లక్షల వరకు దోచుకున్నట్టు స్థానికులు చెబుతున్నారు. దీనిని అధికారుల సామాజిక తనిఖీల్లో గుర్తించారు కూడా.



ఈ ఫొటోలో కనిపిస్నున్నది గంట్యాడ మండలం పెదవేమలిలోని నాయుడు చెరువు. ఈ చెరువులో పనుల పేరుతో అప్పటి పచ్చనేతలు సుమారు రూ.4లక్షల వరకు దోచేసినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఈ ఫొటోలో కనిపిస్తున్నది పెంటశ్రీరాంపురం గ్రామంలోని నల్ల చెరువు. ఇక్కడ పనులు అంతంతమాత్రమే జరిపి సుమారు రూ.15 లక్షల వరకు పచ్చనాయకులు బుక్కేసినట్టు స్థానికులు చెబుతున్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్నది లక్కిడాం గ్రామంలోని కొలకబంద. దీనితో పాటు భగీరథ చెరువులో కూడా నీరు- చెట్టు కార్యక్రమం కింద టీడీపీ నాయకులు అప్పట్లో యంత్రాలతో పనులు చేపట్టారు. రూ.15లక్షల వరకు దోచుకున్నట్టు సమాచారం.

గంట్యాడ: గత టీడీపీ ప్రభుత్వం తలపెట్టిన నీరు-చెట్టు కార్యక్రమం ఆ పార్టీ నేతలకు నోట్ల వర్షం కురిపించింది. పనులు చేయకుండానే చేసినట్టు.. తూతూమంత్రంగా పనిచేసి అధిక మొత్తం బిల్లుల రూపంలో ప్రజాధనాన్ని దోచుకున్నారని ఇప్పటికీ గ్రామీణ ప్రజలు చెబుతారు. రచ్చబండలపై ఏ నేత ఎంత బుక్కాడన్నది చెప్పుకుంటారు. చెరువుల అభివృద్ధిని పక్కనపెట్టి నేతలు బాగుపడ్డారన్నది వారి మాట. పల్లెల్లో ఉండే చిన్నచిన్న నాయకులు కూడా అప్పట్లో దండిగా సంపాదించుకున్నారని, టీడీపీ అధికారంలో ఉంటే నాయకులు బాగుపడతారే తప్ప ప్రజలకు ఒక్క రూపాయి సంక్షేమం చేకూరదని చెబుతారు. గంట్యాడ మండలంలోని 36 పంచాయతీల పరిధిలో చేపట్టిన పనుల్లో సుమారు రూ.3కోట్ల వరకు దోచుకున్నట్టు సమాచారం. కొన్ని చోట్ల సామాజిక తనిఖీల్లో అక్రమాలు వెలుగు చూడడంతో రికవరీ సైతం చేశారు.

క్లుప్తంగా

జనసేన నాయకుల బరితెగింపు



తొత్తడాంలో స్వాధీనం చేసుకున్న చీరలు

పూసపాటిరేగ : మండలం తొత్తడాం గ్రామంలో జనసేన నాయకులు బరి తెగించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఇద్దరు జనసేన నాయకులు ఇంట్లో చీరలు వుంచడంతో సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం రాత్రి సీజ్ చేశారు. మండలంలోని తొత్తడాం గ్రామంలో ఎన్నికలలో ఓటర్లును ప్రలోభ పెట్టడానికి జనసేన నాయకులు ఇంట్లో దాచిన 156 చీరలను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ ఎ.సన్యాసి నాయుడు తెలిపారు. గ్రామానికి చెందిన నందిక పైడిరాజు వద్ద 84 చీరలు, బొడిరెడ్ల జట్ల నాయుడు వద్ద 72 చీరలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికే చీరలు వుంచినట్లు గుర్తించి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రతి ఆస్పత్రిలో సీసీ కెమెరాలు

- డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక సర్వజన ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యమిత్రలు సమయపాలన పాటించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొందుతున్న రోగులను ప్రతిరోజూ పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీయాలన్నారు. సమావేశంలో టీమ్‌లీడర్లు తుంపల్లి జనార్దనరావు, భాను, దేవి, ఆర్.ముత్యాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రోగులను సకాలంలో ఆస్పత్రికి చేర్చాలి..

విజయనగరం ఫోర్ట్: రోగులను సకాలంలో ఆస్పత్రికి చేర్చాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద ఉన్న 108 అంబులెన్స్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ప్రతిరోజూ వాహనం కండీషన్ చెక్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

దోమల వ్యాప్తి నియంత్రణకు డ్రైడే కీలకం

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్‌మోహనరావు



డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్‌మోహనరావు

పార్వతీపురం టౌన్: దోమల వ్యాప్తి నియంత్రణకు డ్రైడే కీలకమని పార్వతీపురం మన్యం జిల్లా మలేరి యా అధికారి డాక్టర్ టి.జగన్‌మోహనరావు అన్నా రు. ఈ మేరకు పార్వతీపురం మండలంలోని డీకేపట్నం, ఎన్.ములగ గ్రామాల్లో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. సిబ్బంది తో కలిసి ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలు పరిశీలించి దోమల లార్వా ఎక్కడైనా వృద్ధి చెందుతోందా? అని తనిఖీ చేశారు. అదేవిధంగా జ్వర లక్షణాలతో ఎవరైనా ఉన్నారా? అని ఆరా తీశారు. గ్రీన్ అంబా సిడర్స్ కాల్వలో చెత్త తీయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరా ల్లో నీరు నిల్వ వల్ల దోమలు వృద్ధి చెంది మలేరి యా, డెంగీ తదితర జ్వరాలకు కారణమవుతాయ ని, కాల్వల్లో చెత్త వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని వీటిని లక్ష్యంగా చేసుకుని డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైడేను పాటించాలంటూ అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష జరిపి డ్రైడే పటిష్ట నిర్వహణకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. డ్రైడే వివరాల ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, పంచా యతీ సెక్రటరీలు కె.తిరుపతిరావు, శ్రీలక్ష్మి, కార్యాలయం సిబ్బంది బి.ప్రసాదరావు, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹143	₹256	₹266

జిల్లాలో లబ్ధి పొందిన చేనేత కార్మికుల వివరాలు

సంవత్సరం	లబ్ధి పొందిన చేనేత కార్మికులు	జమ అయిన నగదు (రూ.కోట్లలో..)
2019-20	638	1.53
2020-21	765	1.83
2021-22	722	1.73
2022-23	716	1.72
2023-24	754	1.81



వేపాడ: వల్లంపూడిలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికులు

నేతన్న నేస్తంతో చేనేతకు ఊపిరి

- మగ్గాలకు పని కల్పించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- చేనేత కార్మికుల బతుకుల్లో వెలుగులు
- వలసల నుంచి కార్మికులు వెనక్కి...

వేపాడ: గత పాలకుల నిర్లక్ష్యంతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన చేనేత రంగం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మళ్లీ ఊపిరిలూదింది. గతంలో చేనేతకు గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వాల నుంచి కార్మికులకు తగిన ప్రోత్సాహం లభించకపోవడంతో కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ వృత్తిని వీడి వేరే వృత్తుల్లోకి వెళ్లి వలసబాట పట్టారు. తమ వృత్తిని వీడడం వారికి ఇష్టం లేకున్న తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సిన దుస్థితి. ఈ క్రమంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగనన్న ప్రభుత్వం ప్రజా సంకల్ప యాత్రలో చేనేత కార్మికుల కష్టాలను కళ్లారా చూశారు. చలించిపోయారు. స్వాతంత్ర్య పోరాటంలో తనదంటూ ఒక ముద్ర వేసిన చేనేత రంగంపై పాలకుల నిర్లక్ష్యాన్ని చూసి జగన్ ప్రభుత్వం ఆ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. చేనేత కార్మికులకు భరోసా కల్పిస్తూ నేతన్న నేస్తం పథకం అమలు చేయడంతో చేనేత రంగానికి పూర్వ వైభవం వచ్చింది. వలసబాట పట్టిన కార్మికులు స్వగ్రామాలకు వచ్చారు. మూలకు చేరిన మగ్గాల దుమ్ము దులిపి పని చేపట్టారు.

నేతన్న నేస్తం పథకంతో జిల్లాలో 765 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేతన్న నేస్తం పథకానికి 2019 - 20లోనే శ్రీకారం చుట్టారు. దీంతో ఐదేళ్లలో ఐదు పర్యాయాలు నేతన్న నేస్తం పథకం ద్వారా ప్రతీ లబ్ధిదారునికి 1,20,000 రూపాయిలు చొప్పున ఐదేళ్లలో 8.62 కోట్లు లబ్ధి పొందగలిగారు. ప్రతీ ఏటా నెలకు రెండు వేలు చొప్పున 12 నెలలకు 24 వేలు రూపాయిలు చొప్పున లబ్ధిదారునికి నేరుగా ఖాతాల్లో జమ చేశారు.

చేనేత కుటుంబాలకు భరోసా



చేనేత కుటుంబాలకు నేతన్న నేస్తం పథకం భరోసా కల్పించింది. చేనేతకు ప్రోత్సాహం లేక కార్మికులు చేసే పనికి గిట్టుబాటు లేకపోవటంతో మగ్గాలు వేయలేకపోయేవారం. దీంతో ప్రభుత్వం చేనేత కార్మికులకు నెలకు రెండు వేలు చొప్పున ఏడాదికి 24వేలు రూపాయిలు వేయడంతో కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయి.

– అల్లాడ అప్పారావు, చేనేత కార్మికుడు, వల్లంపూడి, వేపాడ

లబ్ధి పొందా..



నేతన్న నేస్తం పథకం వల్ల మూలకు చేరిన మగ్గాలను పైకితీసి పనులు చేస్తున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో పనులు లేకపోవటంతో పెట్రోల్ బంకులో పని చేసి కుటుంబాన్ని పోషించుకునేవారం. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నేతన్న నేస్తంతో మగ్గాం పని చేస్తున్నాను. ప్రతీ ఏటా అందిస్తున్న నేస్తం సొమ్ముతో నూలు కొనుకోవటంతో పాటు కుటుంబానికి భరోసా కలిగింది. చేనేత కార్మికులను ఆదుకున్న సీఎం వెంట నడుస్తాం.

– మాదన మల్లేసు, చేనేత కార్మికుడు, వల్లంపూడి, వేపాడ

ఊపిరి పోసిన నేతన్న నేస్తం



జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన నేతన్న నేస్తం పథకం చేనేత కార్మికుల కుటుంబాలకు ఊపిరి పోసింది. వల్లంపూడి బాపూజీ చేనేత సోసైటీ నుండి కార్మికులు మరింత ప్రోత్సాహం అందించి తయారుచేసిన చీరలు, పంచెలను కొనుగోలుకు ఏర్పాటు చేయటంతో చేనేత కార్మికులకు పూర్వ వైభవం కలిగింది.

– కవల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు, బాపూజీ చేనేత సంఘం, వల్లంపూడి, వేపాడ

నూతన విద్యా విధానంతోనే యువతకు భవిష్యత్తు

- విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా విధానంపై సదస్సు



యూనివర్సిటీ అధ్యాపక బృందంతో ముఖ్యఅతిథి శంకరానంద

విజయనగరం అర్బన్: దేశ యువత బంగారు భవిష్యత్తు కోసం నూతన విద్యా విధానం అమలు కొనసాగాలని భారతీయ శిక్షన్ మండల్ జాతీయ కార్యదర్శి బీఆర్ శంకరానంద అన్నారు. స్థానిక గిరిజన యూనివర్సిటీలో జాతీయ విద్యావిధానం-2020 పై శుక్రవారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానం విద్యార్థిలో ఆత్మస్థైర్యాన్ని ఇవ్వడం లేదని, లక్ష్యం సాధించక పోతే ఆత్మహత్యకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. ట్రైబల్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ అనిరుద్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో డీన్ ఆచార్య జితేంద్రమోహన్ మిశ్రా, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బోట్ల యజమానుల పేర్ల నమోదు

- మత్స్యశాఖ డీడీ నిర్మలాకుమారి



చింతపల్లి తీరంలో వేట నిషేధ భృతి రెన్యూమరేషన్ చేస్తున్న డీడీ

పూసపాటిరేగ : జిల్లాలో మత్స్యకార భరోసా – వేట నిషేధ భృతి పథకానికి సంబంధించి ఈ నెల 2 నుంచి ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో ఉన్న బోట్లుకు సంబంధించిన పేర్లు నమోదు చేస్తున్నట్లు మత్స్య శాఖ డీడీ నిర్మలాకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి, తిప్పలవలస, పతివాడ బర్రిపేట, తమ్మయ్యపాలెం, ముక్కాం, చేపలుకంచేరు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో రెన్యూమరేషన్ జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఆయా కేంద్రాల్లో ఉన్న బోట్లుకు సంబంధించి పేర్లు నమోదు చేయించుకోవడం, రిజిస్ట్రేషన్ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, వాలిడ్ ఫిషింగ్ లైసెన్సు తదితర పత్రాలను పరిశీలించి వేట నిషేధ భృతికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పూసపాటిరేగ, భోగాపురం మండలాలులో 3 వేలకు పైబడి మత్స్యకారులు పేర్లు నమోదయ్యాయన్నారు. కొద్ది రోజులులో పూర్తి స్థాయిలో సభ్యుల అర్హతలును బట్టి గుర్తించడం జరుగుతోందన్నారు.

ప్రారంభమైన తైక్వాండో జాతీయ సెమినార్



జాతీయ సెమినార్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

విజయనగరం: న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కేంద్రంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో మూడు రోజుల పాటు నిర్వహించతలపెట్టిన నేషనల్ రెఫరీ సెమినార్‌కు మంచి స్పందన లభించింది. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు అంతర్జాతీయ క్లాస్-1 రిఫరీ తిరుమల్ జయపాల్ నేతృత్వంలో శిక్షణ ఇచ్చారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి చివరి రోజు సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో న్యూ ఆంధ్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుతరెడ్డి, జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, కార్యదర్శి శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చెంనాయుడు, ఉపాధ్యక్షుడు నయబ్ రసూల్, ప్రతినిధులు శ్రీనివాసులు, సాయిబాబా పాల్గొన్నారు.

నేత్రదానంతో పునర్జన్మ



సత్యవతి కార్నియాను సేకరిస్తున్న వైద్య సిబ్బంది

రాజాం సిటీ: మండల పరిధి పెనుబాక గ్రామానికి చెందిన బండి సత్యవతి (73) గురువారం సాయంత్రం మృతి చెందింది. ఆమె మృతి చెందినప్పటికీ మరో ఇద్దరికి వెలుగులు నింపాలని కుటుంబ సభ్యులు నిశ్చయించుకున్నారు. దీంతో నేత్రదానం చేసేందుకు భర్త బండి కృష్ణ, కుమారులు జెడ్పీటీసీ సభ్యులు బండి నర్సింహులు, శ్రీనివాసరావు, కోటి ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని స్థానిక రెడ్‌క్రాస్ సభ్యులకు తెలియజేయడంతో వారు శ్రీకాకుళం నేత్ర సేకరణ కేంద్రానికి సమాచారం అందించారు. రాత్రి 12 గంటల సమయంలో సత్యవతి నుంచి కార్నియాను సేకరించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సభ్యులు కొత్తా సాయి, పెంకి చైతన్య, ఆప్థాలమిక్ అధికారి ఎస్.వసంతరావు మాట్లాడుతూ నేత్రదానం కుటుంబ సాంప్రదాయం కావాలని అన్నారు. పెనుబాక గ్రామం నుంచి ఇప్పటి వరకు ముగ్గురు దానం చేశారని పేర్కొన్నారు.

జెడ్పీటీసీకి పలువురి పరామర్శ

రాజాం మండల జెడ్పీటీసీ బండి నర్సింహులుకు శుక్రవారం పలువురు పరామర్శించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, మండల కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, పాలవలస శ్రీనివాసరావు, వి.చిన్నారావులు విషయం తెలుసుకుని గ్రామానికి చేరుకున్నారు. సత్యవతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దగాకోరు చంద్రబాబును నమ్మొద్దు..

- దగాకోరు చంద్రబాబును నమ్మొద్దు..
- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



మాట్లాడుతున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: ఎన్నికలు వచ్చేసరికి మాయ మాటలు చెప్పే దగాకోరు చంద్రబాబు పసుపు చొక్కాలు, కాషాయం చొక్కాలు, మరో రంగు చొక్కాతో ప్రజలను దగా చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నాడని, అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. మండలంలోని కెల్లపాలెం, ముల్లుపేట, కర్లాం, గవరపేట గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ఒక్క రూపాయి లంచం లేకుండా ఐదేళ్లుగా నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అమలుచేశారని గుర్తు చేశారు. ముక్కుపచ్చలారని వలంటీర్లను నక్సలైట్లు అని, టెర్రరిస్టులని, ఆడపిల్లలను ఎత్తుకు పోతారని చంద్రబాబు నాయుడు దూషించాడన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలను తీసుకొచ్చి సంక్షేమ పథకాల అమలు కోసం లంచాలు దండుకొని పసుపు చొక్కాలు వేసుకున్న వారికే పథకాలు ఇచ్చారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వంలో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసిన, వేయకపోయినా అర్హతా ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. వలంటీరు వ్యవస్థ అందజేసిన పథకాల్లో లబ్ధిదారులు ఒక్క రూపాయి లంచం ఇచ్చాం అని చెబితే వేదిక దిగి వెళ్ళి పోతామని స్పష్టం చేశారు. పేద పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా ఎదగాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం విద్యా వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు విడతల్లో రుణమాఫీ చేసారన్నారు. పేదలకు మేలు జరుగుతుంటే చూసి ఓర్వలేని చంద్రబాబునాయుడు వలంటీర్ వ్యవస్థపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు అన్యాయం చేశారన్నారు. చంద్రబాబు చేసిన ఫిర్యాదు కారణంగా గతనెలలో రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులు పింఛన్లు కోసం ఎండలో రోడ్డు ఎక్కి మృతి చెందారన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కో-ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, గ్రామ సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ బాణాన రత్నం, గ్రామ నాయకులు బాణాన శ్రీనివాసరావు, బాణాన రమణ, బెల్లాన త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రజలు

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ



భోగాపురం ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

భోగాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జిల్లా పరిషత్ చైర్మన్, ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రామచంద్రపేట, కొండ్రాజుపాలెం, భోగాపురం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు తీన్‌మార్ డప్పులు మోతలతో సాదర స్వాగతం పలికారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎంపీ బెల్లాన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో వారు మాట్లాడారు. చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ అని అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో కూడా ఇదే మాదిరిగా 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒకటి కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు పాలన, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ప్రతి ఒక్కరూ గమనించి అభివృద్ధి, సంక్షేమం అందించే నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మరో రెండు సంవత్సరాల్లో పూర్తి కాబోతుందని, తద్వారా ఈ ప్రాంతంలోని చాలామంది నిరుద్యోగ యవతకు ఉద్యోగ, ఉపాధి లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత ఏన్డీఏ తనపేవ పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థికి ఈ ప్రాంతం పట్ల ఎటువంటి అవగాహన లేదని, కేవలం వేల కోట్ల సంపాదనతో ఇక్కడకు వచ్చి ఎన్నికల సమయంలో హడావిడి చేస్తారని, తిరిగి ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే అమెరికా వెళ్లి పోతారని ఎద్దేవా చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి బడ్డుకొండ అప్పలనాయుడిని ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల బానుప్రకాశ్, దంతులూరి రావాడబాబు, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, బడ్డుకొండ మణిదీప్‌నాయుడు, ప్రదీప్‌నాయుడు, ఉప్పాడ శివారెడ్డి, బైరెడ్డి ప్రబాకరరెడ్డి, ఎర్రప్పలనారాయణ, రమేష్‌రాజు, సూరాడ చిన్నారావు, దుక్క అప్పన్న, శ్రీను, సుగ్గి రాము, కొమ్మూరు సుబోషణరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నియోజకవర్గ పరిశీలకులు నెక్కల నాయుడుబాబు తదితరులు

డెంకాడ: మండలంలోని డి.తాళ్లవలస పంచాయతీలోని టి.కల్లాలు గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం రాత్రి పెదతాడివాడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వీరికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నియోజకవర్గ పరిశీలకులు నెక్కల నాయుడుబాబు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఇటీవలే వీరు వైఎస్సార్‌సీపీని వీడి జనసేనలో చేరారు. తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు,ఐటీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, గ్రామ సర్పంచ్ తోరోతు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

15 కుటుంబాలు..

భోగాపురం: మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బడ్డుకొండ మణిదీప్‌నాయుడు, ప్రదీప్‌నాయుడు, సూరాడ చిన్నారావు, ఎరుపల్లి పెద్దయ్య, ఉప్పాడ శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం..



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే తాటతీస్తానని డిప్యూటీ సీఎం, సాలూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీడిక రాజన్నదొర హెచ్చరించారు. పట్టణంలో బంగారమ్మకాలనీలో శుక్రవారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాజన్నదొరతో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న కొందరు టీడీపీ నాయకులు తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. దీనిపై రాజన్నదొర స్పందిస్తూ.. ఎన్నికల ప్రచారం ఏ పార్టీ వారైనా చేసుకోవచ్చని, కానీ ఓటర్లు తమకు నచ్చిన వారికి ఓట్లు వేస్తారన్నారు. కాలనీకి చెందిన టీడీపీ నాయకులు నా వద్దకు వచ్చినపుడు పార్టీలకు అతీతంగా పనులు చేసి పెట్టానని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సానుభూతిపరులను భయభ్రాంతులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని, వారి తాటతీస్తానని హెచ్చరించారు. కాలనీలో 6,490 మందికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.17 కోట్లు అందించామన్నారు. 120 మందికి టిడ్కో ఇళ్లు ఇచ్చామని వివరించారు. టీడీపీ కూటమిది మాయా మేనిఫెస్టో అని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని గుర్తుచేశారు. అవే హామీలను పేరుమార్చి నూతన మేనిఫెస్టోగా తీసుకొచ్చి ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, టీడీపీ మాయమాటలు నమ్మొద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సుపరిపాలన అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

పార్వతీపురంటౌన్: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతివ్వాలని, ఎమ్మెల్యేగా జోగారావును, ఎంపీగా తనూజారాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ కోరారు. మండలంలోని బెలగాంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం కుటుంబాలతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మాన మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం ముస్లింలను అన్ని విధాలా ఆదుకుందని, భవిష్యత్‌లో కూడా అండగా ఉంటుందన్నారు. షాదితోఫా, హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం, నవరత్న పథకాల ద్వారా ముస్లిం మహిళలకు ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ముస్లిం కార్పొరేషన్ ద్వారా మహిళల జీవనోపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, నాయకులు గొల్లు వెంకటరావు, చిన్నబొండపల్లి సర్పంచ్ గండి శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలలో డేటా లోడింగ్ పరిశీలన



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఆర్వో విష్ణుచరణ్

సాలూరు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలలో ఎన్నికల డేటా (పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు) లోడింగ్ ప్రక్రియను ఆర్వో, ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్ శుక్రవారం పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఎన్నికల ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు. పోలింగ్ విధులను పూర్తి అప్రమత్తతతో నిర్వహించాలని, సందేహాలేమైనా ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు.

పోలింగ్ సిబ్బందికి శిక్షణ

సీతంపేట: స్థానిక ఐటీడీఏ, ఏపీటీడబ్ల్యూజీఆర్ పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఇతర మండలాలకు చెందిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈవీఎం యంత్రాల పనితీరు, మాక్ పోలింగ్ చేసే విధానం తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలు వివరించారు.

చింతపల్లిబీచ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఫ్లోటింగ్ జెట్టీ నిర్మించనున్న ప్రదేశం ఇదే..




నెల్లిమర్లలో ప్రగతి పరవళ్లు



నెల్లిమర్ల నియోజకవర్గానికి దేశంలోనే ప్రత్యేక స్థానం. ఇక్కడ శరవేగంగా నిర్మితమవుతున్న భోగాపురంలో అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, చింతపల్లిలో ఫ్లోటింగ్ జెట్టీలు దేశ ప్రజల చూపును ఆకర్షిస్తున్నాయి. రామతీర్థ క్షేత్రం, బోడికొండపై రూ.3కోట్ల ఖర్చుతో వైస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్మించిన కోదండరామాలయం ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి. రామతీర్థసాగర్ ప్రాజెక్టు తాగు, సాగునీటి అవసరాలు తీర్చుతోంది. 58 నెలల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వికాసం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతి ఊరిలోను అభివృద్ధి మంత్రం ప్రతిధ్వనిస్తోంది.

- పారిశ్రామిక అభివృద్ధి.. సుదూర తీర ప్రాంతం
- శరవేగంగా నిర్మితమవుతున్న భోగాపురం గ్రీన్‌ఫీల్డు ఎయిర్‌పోర్టు
- రామతీర్థసాగర్ రిజర్వాయర్ నిర్మాణం
- రెండో భద్రాచలంగా పేరుగాంచిన రామతీర్థ పుణ్యక్షేత్రం
- రూ.కోట్ల ఖర్చుతో బోడికొండపై కోదండ రామాలయ నిర్మాణం



రామతీర్థం పుణ్యక్షేత్రం



గోవిందపురం ముక్తిదాం క్షేత్రం



రామతీర్థసాగర్ రిజర్వాయర్ గట్టు

పూసపాటిరేగ:

నెల్లిమర్ల నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం. భోగాపురం, పూసపాటి రేగ మండలాల్లోని 27 కిలోమీటర్ల మేర విస్తరించిన సుదూర తీర ప్రాంతం మత్స్యకారుల జీవనాధారం. ప్రభుత్వం కృషితో శరవేగంగా నిర్మితమవుతున్న భోగాపురం గ్రీన్‌ఫీల్డు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు ఈ ప్రాంత యువతకు ఉపాధిమార్గంగా కనిపిస్తోంది. రెండో భద్రాచలంగా పిలవబడుతున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలోని రామస్వామి ఆలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. బోడికొండపై నిర్మించిన కోదండరామాలయం భక్తులను ఆకర్షిస్తోంది. పర్యాటక ప్రాంతంగా పేరొందింది. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులతో నియోజకవర్గంలోని గ్రామాల రూపురేఖలే మారిపోయాయి.

నియోజకవర్గ స్వరూపం

నెల్లిమర్ల నియోజకవర్గంలో పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం, నెల్లిమర్ల మండలాలు ఉన్నాయి. గతంలో నియోజకవర్గంలో ఉన్న భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండలాలు కలిపి భోగాపురం నియోజకవర్గంగా ఉండేవి. 2014 తరువాత నెల్లిమర్ల మండలాన్ని కలిపి నెల్లిమర్ల నియోజకవర్గంగా రూపాంతరం చెందింది. నియోజకవర్గానికి తూర్పున బంగాళాఖాతం, పడమర విజయనగరం నియోజకవర్గం, గజపతినగరం నియోజకవర్గాలు, దక్షిణాన భీమిలి నియోజకవర్గం, ఉత్తరాన చీపురుపల్లి నియోజకవర్గంలోని గ్రామాలు నియోజకవర్గానికి సరిహద్దుగా ఉన్నాయి.

నియోజకవర్గం ప్రత్యేకతలు

- నెల్లిమర్లలో రామతీర్థ పుణ్యక్షేత్రాన్ని ఏటా మహాశివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు.
- పూసపాటిరేగ మండలం నక్కానపేటలో షిర్డి సాయి మహా స్థూపం ఉంది. గురుపౌర్ణమిరోజు వేలాదిమంది సాయి భక్తులు పూజలో పాల్గొంటారు. గోవిందపురంలో ముక్తిదాం క్షేత్రాన్ని ఏటా కార్తీకమాసంలో వేలాది మంది భక్తులు దర్శిస్తారు.
- చింతపల్లిబీచ్‌లో కార్తీకమాసంలో వేలసంఖ్యలో పర్యాటకులు సముద్రస్నానాలు ఆచరించడంతో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తారు.
- చింతపల్లి ఫ్లోటింగ్ జెట్టీ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత మత్స్యకారులకు మంచి ఉపాధి దొరుకుతుంది. వేట జోరుగా సాగుతుంది.

నెల్లిమర్ల నియోజకవర్గంలో 'సంక్షేమ' వికాసం ఇలా..

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ పింఛన్ కానుక	39,922	488.09
వైఎస్సార్ ఆసరా	56,183	115.29
వైఎస్సార్ సున్నా వడ్డీ	65,164	19.39
స్త్రీనిధి	21,572	92.38
జగనన్న తోడు (సంఘాలు)	9,317	9.32
ఉన్నతి	1091	5.10
వైఎస్సార్ చేయూత	21,672	108.99
వైఎస్సార్ బీమా	804	13.08
బ్యాంకు లింకేజీ	9,785	553.17
జగనన్న అమ్మ ఒడి	27,828	119.13
జగనన్న విద్యాకానుక	31,060	15.32
జగనన్న గోరు ముద్ద	28,825	16.22
జగనన్న విద్యా దీవెన	24,256	34.12
జగనన్న వసతి దీవెన	24,165	23.58
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	17,377	39.77
జగనన్నచేదోడు (రజక)	1106	3.13
జగనన్న చేదోడు(టైలర్)	1060	2.78
జగనన్న చేదోడు (నాయీబ్రహ్మణ)	359	1.02
కాపు నేస్తం	1488	6.28
ఈబీసీ నేస్తం	561	1.61
వైఎస్సార్ నేతన్న నేస్తం	71	0.66
వైఎస్సార్ వాహనమిత్ర	2,553	9.56
ఇమామ్‌లు, ముజందార్లు	12	0. 32
పాస్టర్లు	17	0.07
వైఎస్సార్ మత్స్యకార భరోసా	2,944	10.70
మత్స్యకారులు ఆయిల్ సబ్సిడీ	564	1.17
మత్స్యకార నష్ట పరిహారం	7	0.40
ఎస్‌ఎస్‌ఎఫ్‌డీసీ స్వయం ఉపాధి స్కీం	6	0.22
వైఎస్సార్ పశు నష్టపరిహారం	358	1.06
జగనన్న జీవక్రాంతి	778	5.84
జగనన్న పాలవెల్లువ	2559	19.19
రైతు భరోసా	31478	233.44
వైఎస్సార్ యంత్రసేవా	280	1.06
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	2721	3.12
ఇన్‌పుట్ సబ్సిడీ	3434	1.25
సున్నా వడ్డీ పంట రుణాలు	10,324	1.56
సబ్సిడీపై విత్తనాలు సరఫరా	13,712	2.19
ప్రధానమంత్రి మాతృవందన యోజన	334	0.32
జననీ సురక్షయోజన	973	0.10
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	28,570	57.19
వైఎస్‌ఆర్ ఆరోగ్య ఆసరా	13,495	7.16
జగనన్న హౌసింగు కాలనీలు	10,848	195.26
ఉద్యానవనశాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలు	1104	0. 85
నిత్యవసర సరుకులు	83,893	202.80

58 నెలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇలా..

పని వివరాలు	పనుల సంఖ్య	ఖర్చు (రూ.కోట్లలో)
సచివాలయ భవనాలు	84	30.60
రైతు భరోసా భవనాలు	74	16.13
ఆరోగ్యకేంద్ర భవనాలు	69	12.25
సీసీ రోడ్లు	1152	35.55
బీటీ రోడ్డు నిర్మాణ పనులు	11	10.88
ఆర్‌అండ్‌బీ పనులు	34	139.61
గ్రామీణ నీటి సరఫరా శాఖ పనులు	474	64.97
మనబడినాడు-నేడు పనులు	288	73.67
నాడునేడు పీహెచ్‌సీ పనులు	6	4.78
ఏపీడబ్ల్యూఐడీసీ విభాగం పనులు	7	3.98
నెల్లిమర్ల, భోగాపురం సీహెచ్‌సీలు	4	8.81
తారకరామతీర్థ సాగర్ రిజర్వాయర్ పనులు	1	194.40
ఉపాధిహామీ సాగునీటి పనులు	90	20.82
డ్వామా ద్వారా చేపట్టిన పనులు	3436	535.48
గడపగడపకు మన ప్రభుత్వం పనులు	435	11.16
నెల్లిమర్ల నగరపంచాయతీలో చేపట్టిన పనులు	146	9.31



అభివృద్ధి జోరు..

నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఆరోగ్యం, రహదారులు, పర్యాటక అభివృద్ధి పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిచ్చింది. రూ.3 కోట్లతో రామతీర్థం బైపాస్‌రోడ్డు, సుమారు 3 కోట్లతో రామతీర్థం బోడికొండపై కోదండరామాలయ నిర్మాణం, రూ.711 కోట్లతో రామతీర్థసాగర్ రిజర్వాయర్ నిర్మాణం, రూ.23 కోట్లతో చింతపల్లి ఫ్లోటింగ్‌జెట్టీకి శంకుస్థాపన వంటి పనులు సాగాయి. భోగాపురం, నెల్లిమర్లలో కమ్యూనిటీ ఆస్పత్రులను అందంగా తీర్చిదిద్దింది. ఆధునిక పరికరాలను సమకూర్చింది. సుమారు రూ.5వేలు కోట్ల ఖర్చుతో భోగాపురం గ్రీన్‌ఫీల్డు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



భోగాపురంలో శరవేగంగా నిర్మితమవుతున్న ఎయిర్‌పోర్టు రన్‌వే



కొప్పెర్లలో నిర్మాణమైన దానికా ఆక్వా పరిశ్రమ

టీడీపీ నాయకుడిపై చెయ్యెత్తిన బాలయ్య



నర్సిరెడ్డిపై దాడి చేసేందుకు వెళ్లిన బాలకృష్ణ

- వయస్సు తప్పుగా చెప్పడంతో నర్శిరెడ్డిపై దాడిచేసే యత్నం

కొత్తవలస: టీడీపీ నాయకుడు, సినీనటుడు నందమూరి బాలకృష్ణ కొత్తవలస మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా టీడీపీ నాయకుడు నర్శిరెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ వయస్సు 63 సంవత్సరాలు అని చెప్పగానే ఆయనను కొట్టేందుకు చెయ్యి ఎత్తారు. దీంతో సభలో ఉన్న వారు అవాక్కయ్యారు. నా వయస్సు 63 కాదు 74 అని చెప్పాలంటూ వెటకారంగా పళ్లు బిగించి మరీ నర్శిరెడ్డికి సూచించారు. బాలకృష్ణ ప్రసంగమంతా శ్లోకాలు, సూక్తులు, పద్యాలతోనే సాగింది. చంద్రబాబు విజన్ 2047కు బదులు 247గా పనిచేస్తున్నారని అనడంతో సభలో ఉన్నవారు నవ్వుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎస్.కోటను విశాఖపట్నం జిల్లాలో విలీనం చేస్తామని, ట్రైబల్ యూనివర్సిటీని తిరిగి కొత్తవలసకు తీసుకొస్తామని ఉత్తుత్తి ప్రకటనలిచ్చారు. విజయనగరం-కొత్తవలస రోడ్డుకు అడ్డంగా లైటింగ్ కట్టేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది.

యథా సీఎం.. తథా కళావతి

- వృద్ధురాలిని ఆలింగనం చేసుకుని పాదాభివందనం
- పాలకొండలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం
- విశ్వాసరాయి కళావతికి అపూర్వ ఆదరణ

పాలకొండ రూరల్: సిద్ధం, మేమంతా సిద్ధం సభలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలతో ఎలా మమేకమై..ఎంత ఆప్యాయంగా కలిసిపోతున్నారో రాష్ట్రప్రజలందరికీ విదితమే. యథా రాజా తథా ప్రజా అన్నట్లు తమ నాయకుడి బాటలోనే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఎన్నికల ప్రచారంలో ప్రజలతో మమేకమైపోతున్నారు. వారి కష్టాలను విని చలించిపోతున్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ నియోజకవర్గం అభ్యర్థి విశ్వాసరాయి కళావతికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం ఆమె పాలకొండ మండలంలోని తంపటాపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న క్రమంలో వృద్ధురాలు పడాల కామమ్మ కళావతి చేతిలో ఉన్న జగనన్న చిత్రపటాన్ని చూసి దగ్గరకు వచ్చింది. తనకు జగన్ బాబు మనుమడని, ఆయన వల్లనే పింఛన్ వస్తోందంటూ సంతోషం వెలిబుచ్చింది. వలంటీర్లు లేకపోవడంతో రెండు నెలలుగా పింఛన్ కోసం తాను పడుతున్న ఇబ్బందులను వివరించింది. దీంతో చలించిపోయిన కళావతి సదరు వృద్ధురాలిని ఆలింగనం చేసుకున్నారు. ప్రతిపక్షాల కుట్రే ఈ పరిస్థితికి కారణమని, మీరంతా జగనన్నను, తనను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని, సంక్షేమం మీ గడప వద్దకే వలంటీర్ల ద్వారా అందిస్తామని చెప్పారు. ప్రజల సమక్షంలో కామమ్మను సన్మానించి, పాదాభివందనం చేశారు. అనుకోని ఈ ఘటనతో కళావతి సున్నిత మనస్తత్వానికి చప్పట్లతో స్థానికులు హర్షం తెలిపారు. జై జగన్ నినాదంతో ప్రజలు ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు.



కామమ్మకు పాదాభివందనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి కళావతి

అక్కరకు వచ్చే చట్టం

- ప్రజల చేతిలో పాశుపతాస్త్రం
- లాండ్ టైటిల్ చట్టంపై చంద్రబాబు తప్పుడు ప్రచారం
- రిజస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటోమ్యుటేషన్
- టీఆర్‌ఓలో ప్రజాప్రతినిధులుండరు
- అభ్యంతరాలుంటే హైకోర్టుకు వెళ్లొచ్చు
- ముందుగా 'శాశ్వత భూహక్కులు-భూరక్ష' పథకం అమలు

విజయనగరంఅర్బన్:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం-2023ను పెనుభూతమని తెలుగుదేశం ప్రచారం చేస్తోంది. ఈ చట్టం టీడీపీ అక్రమార్జన మార్గాలకు సహకరించే కొన్ని స్వార్థశక్తులకు నిజంగానే పెనుభూతం. అలాంటి వారికి సింహస్వప్నం. ప్రజలకు మాత్రం పాశుపతాస్త్రం. నిత్యం వివాదాల చెరలో బంధించి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితులను ప్రజలకు దూరం చేస్తుంది. ప్రజల స్థిరాస్తులపై పూర్తి హక్కు, భద్రత కల్పించే ఈ చట్టాన్ని దేశంలోనే మొదటిసారిగా ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చింది.

చట్టంపై తప్పుడు ప్రచారం

ఈ చట్టం ప్రకారం నియమితమయ్యే భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్‌ఓ) పరిధిలోకి ప్రజల స్థిరాస్తులన్నీ వెళ్లిపోతాయనే తప్పుడు ప్రచారాన్ని చంద్రబాబు చేస్తూ ప్రజలను భయపెడుతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ అథారిటీ (ఎల్‌టీఏఓ) ఆర్డర్ లేకుండా టీఆర్‌ఓ టైటిల్ రిజిస్టర్‌లో ఏ మార్పు చేయడానికి అవకాశం ఉందని ఆ చట్టం స్పష్టంగా చెబుతోంది.



కంటుభుక్త శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు, బార్ అసోసియేషన్ విజయనగరం

టీఆర్‌ఓలో ప్రజల ఆస్తి హక్కులకు సంబంధించిన టైటిల్ రిజిస్టర్‌ను మాత్రమే నిర్వహిస్తారు. ఇరు పార్టీల వాదనలు విన్న తర్వాతే ఎల్‌టీఏఓ ఆర్డర్ ఇస్తారు. ఎల్‌టీఏఓగా ఉండే అధికారి జాయింట్ కలెక్టర్ అంతకంటే పై స్థాయ అధికారి మాత్రమే ఉంటారు. ఎల్‌టీఏఓ ఆర్డర్ ఇచ్చాక కూడా టీఆర్‌ఓ వేరుగా దాన్ని రిజిస్టర్‌లో మార్చలేడు. ఆర్డర్ ప్రకారం ఆటోమ్యుటేషన్ జరిగిపోతుంది. ఇక్కడ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సివిల్ కోర్టుల జోక్యం ఉండదు. దీనివల్ల ప్రజల ఆస్తికి పూర్తి భద్రత ఏర్పడుతుంది.

చట్టంపై ప్రచారం చేస్తున్న అపోహలు

కూతురికి దానపట్టా దస్తావేజు రాయించడానికి టీఆర్‌ఓ అనుమతి పొందాల్సిన అవసరం ఏమాత్రం ఉండదు. దానికి సంబంధించిన పత్రాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే చాలు. ఆటోమేటిక్‌గా ఆ వివరాలు నమోదవుతాయి. ఎవరూ నేరుగా టీఆర్‌ఓ దగ్గరికి వెళ్లాల్సిన పనిలేదు. దీని కోసం లాయర్లు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారుల చుట్టూ తిరగాల్సిన పని అసలే ఉండదు. అదేవిధంగా బాకీ రాబట్టుకోవడానికి కోర్టు నుంచి తనఖా డిక్రీ పొందితే దాన్ని ఆన్‌లైన్ ద్వారానే సమర్పించవచ్చు. అది ఆటోమేటిక్‌గా రిజిస్టర్ అవుతుంది. దాని కోసం కూడా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, లాయర్ల వద్దకు వెళ్లక్కర్లేదు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల వివరాలను టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేయడం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా కొనుగోలుదారుల వివాదాల గురించి భయపడకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది.

రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యుటేషన్

స్థిరాస్తిని కొనుక్కుంటే రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత దాన్ని టీఆర్‌ఓ దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలనేది స్వార్థశక్తులు సృష్టించిన అపోహ. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటోమ్యుటేషన్ జరిగిపోతుంది. ఆస్తికి సంబంధించి టీఆర్‌ఓ చేసిందే తుది నిర్ణయమని దాన్ని సాధారణ సివిల్ కోర్టుల్లో సవాల్ చేయడం సాధ్యం కాదన్నది అభూత కల్పన. టీఆర్‌ఓ టైటిల్ రిజిస్టర్‌ను నిర్వహించే ఒక క్లర్క్ మాత్రమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఎల్‌టీఏఓ చెప్పింది చేయడం తప్ప టీఆర్‌ఓ దేనిపైనా సొంతంగా నిర్ణయం తీసుకునే అవకాశమే ఉండదు.

అభ్యంతరాలుంటే హైకోర్టుకు వెళ్లొచ్చు

అభ్యంతరం ఉంటే తొలుత ఎల్‌టీఏఓకు అప్పీల్ చేసుకోవచ్చు. ఆ తర్వాత హైకోర్టును ఆశ్రయించవచ్చు. కోర్టుల్లో సవాల్ చేయడానికి అవకాశం ఉండదనే వాదన నిజం కాదు. ఆస్తిని వివాదాల రిజిస్టర్‌లో చేర్చడంపై అభ్యంతరం ఉంటే ఎల్‌టీఏఓ దగ్గర అప్పీలు చేసుకోవచ్చు. అక్కడా న్యాయం జరగలేదనుకుంటే హైకోర్టుకు వెళ్లొచ్చు. ఈ చట్టం ప్రకారం కోర్టుల కంటే తక్కువ సమయంలో వివాదాలను ఎల్‌టీఏఓ పరిష్కరిస్తుంది. టైటిల్ రిజిస్టర్‌లో రికార్డులు భద్రంగా సురక్షితంగా ఉంటాయి. అత్యంత కట్టుదిట్టంగా పారదర్శకమైన విధానంలో టీఆర్‌ఓలో వాటిని నిర్వహిస్తారు. ఆస్తిపై మీకున్న హక్కు గతం కంటే భద్రంగా పటిష్టంగా ఉంటుంది.

టీఆర్‌ఓలో ప్రజాప్రతినిధులుండరు

టీఆర్‌ఓ వ్యవస్థ అధికార పార్టీకి చెందిన లోకల్ ప్రజాప్రతినిధుల చేతిలో ఉంటుందని ప్రతి పౌరుడి బతుకు బానిస బతుకేనని మరో దారుణమైన ప్రచారం టీడీపీ చేస్తోంది. కానీ టీఆర్‌ఓలో ప్రజాప్రతినిధులుండరు. ఈ చట్టం వల్ల నష్టపోయేది లాయర్లు, బ్రోకర్లు, అవినీతి అధికారులు మాత్రమే. రైతుల్ని, సామాన్యుల్ని పీక్కు తినలేరని చట్టం స్పష్టంగా చెబుతోంది.

హక్కులకు పూర్తి భద్రత

లాండ్ లైటిల్ చట్టంపై అపోహలు సరికాదు. స్థిరాస్తుల హక్కులకు పూర్తి భద్రత చేకూర్చడం, భూ యజమానులకు ప్రభుత్వమే భరోసాగా ఉండడం ఈ చట్టం ఉద్దేశం. భూములన్నింటికీ ఒకే రికార్డు ఉండడం, ఈ రికార్డును ఆన్‌లైన్‌లో పూర్తి రక్షణతో అందరికీ అందుబాటులో ఉంచడం వల్ల పారదర్శకత వస్తుంది. తారుమారు చేసే అవకాశం లేకుండా రికార్డులు నిర్వహిస్తారు. ఈ చట్టం వల్ల భూ వివాదాలు భారీగా తగ్గుతాయి. కొత్తగా భూ యజమాన్య వివాదాలు ఏర్పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

-కంటుభుక్త శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు, బార్ అసోసియేషన్ విజయనగరం

ముందుగా 'శాశ్వత భూహక్కులు- భూరక్ష' పథకం అమలు

రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టం అమలుకు ముందు చేపట్టాల్సిన రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగానే 'వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కులు-భూ రక్ష పథకాన్ని రూపొందించి నాంది పలికింది. రీ సర్వే పూర్తి చేసి అద్భుత ఫలితాలు ఫలితాలు సాధించడంతో అధికారులు వెనక్కి తిరిగి చూడలేదు. ఎక్కడికక్కడ సర్వేలు మొదలుకుని రికార్డుల వరకు రైతులకు పక్కాగా లెక్కకట్టి అందిస్తున్నారు. జిల్లాలో ఇంతవరకు మూడు విడతల్లో రీ సర్వే ప్రక్రియను చేపట్టాలనే లక్ష్యాన్ని జిల్లా యంత్రాంగం పెట్టుకుంది. ఇంతవరకు రెండు విడతల లక్ష్యాను పూర్తి చేశారు. మూడో విడత పూర్తి కావాల్సి ఉంది. జిల్లాలో ఉన్న 983 గ్రామాల్లో ఇంతవరకు 481 గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది.